క్లుప్తంగా

నీటిని అందుబాటులో ఉంచండి

నంద్యాల టౌన్: ఎండలను దృష్టిలో ఉంచుకుని నంద్యాల సర్వజన ఆసుపత్రిలో నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుని రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంకిరి రామచంద్రుడు, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బెనర్జీ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆసుపత్రి సూరింటెండెంట్ డాక్టర్ ప్రసాదరావుకు వినతి పత్రం అందజేశారు.

చిన్నారులకు టీకాలు తప్పనిసరి



టీకా కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వెంకటరమణ

నంద్యాలటౌన్: ఐదేళ్ల లోపు వయస్సు గల చిన్నారులకు నిర్ణీత సమయంలో టీకాలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా వైద్యారోగ్యాధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద నున్న పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన టీకా శిబిరాన్ని ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు ఐదేళ్లలోపు చిన్నారులను గుర్తించి టీకాలపై తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న చిన్నారుల వివరాలను కేంద్ర వైద్యురాలిని అడిగి తెలుసుకున్నారు. యూపీహెచ్‌సీ వైద్యాధికారి ప్రియ భావన ఉన్నారు.

ఇళ్ల నిర్మాణాల పరిశీలన



చాగలమర్రిలో ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఈఈ హరిగోపాల్, డీఈ నాగరాజు

చాగలమర్రి: మండల కేంద్రంలోని మూడు జగనన్న లే అవుట్లను జిల్లా హౌసింగ్ ఈఈ హరిగోపాల్, ఆళ్లగడ్డ డీఈ నాగరాజు మంగళవారం పరిశీలించారు. వారు కాలనీల్లో ఆర్‌సి పూర్తయిన, వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లను తనిఖీ చేశారు. ఏఈ షఫీవుల్లా ఉన్నారు.

నేడు సీతారాముల కల్యాణం

ఉయ్యాలవాడ : శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని బుధవారం మండలంలోని సర్వాయిపల్లె, ఉయ్యాలవాడ గ్రామాల్లో వెలిసిన రామాలయాల్లో సీతారాముల కల్యాణ వేడుకలు నిర్వహించనున్నారు. మంగళవారం దేవదాయశాఖ కార్యనిర్వహణాధికారి చంద్రుడు మాట్లాడుతూ శ్రీరామచంద్రమూర్తి, సీతాదేవి కల్యాణాన్ని ఒంటిమిట్ట తరహాలో శాస్త్రోక్తంగా జరిపేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

నీటి ఎద్దడి రాకుండా చర్యలు



వెలుగోడు రిజర్వాయర్ వద్ద పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ శాఖ అధికారులు

నంద్యాల(సిటీ): పట్టణానికి నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ ఇంజినీర్ రమణమూర్తితో కలిసి వెలుగోడు రిజర్వాయర్ వద్ద అమృత్ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్ వద్ద నిర్మిస్తున్న ఫ్లోటింగ్ పంప్ హౌస్ నిర్మాణం వద్ద అమరుస్తున్న పైప్‌లైన్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. డీఈఈ శ్రీనివాసరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో విద్యార్థినికి స్వర్ణ పతకం



విద్యార్థినిని అభినందిస్తున్న రఘురాం

నంద్యాల(న్యూటౌన్): అంతర్జాతీయ స్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో నంద్యాలకు చెందిన షేక్ అర్షు అంజు స్వర్ణపతకం సాధించిందని శాంతిరాం ఆసుపత్రి డైరెక్టర్ రఘురాం తెలిపారు. మంగళవారం విద్యార్థినిని అభినందించి ఆయన మాట్లాడుతూ ఈనెల 1 నుంచి 5వ తేదీ వరకు నేపాల్‌లో జరిగిన పవర్ లిఫ్టింగ్ జూనియర్స్ 57 కేజీల విభాగంలో పతకాన్ని సాధించిందన్నారు.

నీళ్లు తాగేందుకు వెళ్లి కృష్ణా నదిలో ఆవుమృతి

కొత్తపల్లి: కృష్ణా నదిలో నీరు తాగేందుకు వెళ్లి ఆవు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. బలపాలతిప్ప గ్రామానికి చెందిన తెలుగు గంగమ్మ ఆవులను మేపేందుకు మంగళవారం నదీపరివాహక ప్రాంతానికి వెళ్లింది. మందలోంచి ఓ ఆవు దాహం తీర్చుకునేందుకు గ్రామ సమీపంలోని కృష్ణా నదిలోకి వెళ్లింది. దాహం తీరిన తర్వాత బయటికి వచ్చే క్రమంలో నదిలోని బురదలో ఇరుక్కుపోయింది. దీంతో మిగతా ఆవులు భయపడి పరుగులు తీశాయి. యజమాని వచ్చేలోపు ఆవు చనిపోయిందని గ్రామస్తులు తెలిపారు.

చంద్రబాబుది మాయా కూటమి



ఫరూక్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శిల్పారవి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా

బొమ్మలసత్రం/నంద్యాల (వ్యవసాయం): వైఎస్సార్‌సీపీకి లబ్ధిదారులే స్టార్ క్యాంపెయినర్లని, చంద్రబాబు మాయా కూటమి వల్ల ప్రజలకు ఒరిగేదేమి లేదని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక ఫరూక్‌నగర్, ఉప్పరిపేట వీధుల్లో కౌన్సిలర్లు కలాం బాషా, తౌహీద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఇసాక్‌బాషాతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో ఎన్నడూ జరగనంత అభివృద్ధి ఈ ఐదేళ్లలో చేపట్టామన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చామని వివరించారు. గతంలో టీడీపీ ప్రభుత్వం చెప్పిన మాటను నిలబెట్టుకోలేకపోవడంతో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో గుర్తు చేసుకోవాలన్నారు. టీడీపీ అభ్యర్థి ఫరూక్ పేరుతో ఫరూక్‌నగర్ పేరు పెట్టడం తప్ప అభివృద్ధి చేయలేదని ఎద్దేవా చేశారు. శిల్పా కుటుంబం రాజకీయాల్లోకి వచ్చాక ఫరూక్‌నగర్‌లో అభివృద్ధి పనులతో పాటు సొంత నిధులతో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ నెలకొల్పి ప్రజల దాహార్తిని తీర్చామని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు మంచి చేయకపోవడంతో టీడీపీ నాయకులను ప్రజలు నమ్మడం లేదన్నారు.మరింత అభివృద్ధి సంక్షేమం అందజేయడానికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, డాక్టర్లు రవికృష్ణ, రాకేష్‌రెడ్డి, వైస్ చైర్మన్‌లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, నాయకులు గన్నీ కరీం, సుభాన్, రజాక్‌మియా, కబీర్‌దాదా, నూర్‌బాషా, పటాన్ ఖాజాఖాన్, మాలిబాషా, వలి, దాసు, శేఖర్, దాసరి మధు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయం తథ్యం



మిట్నాల మహిళలతో ఎమ్మెల్యే శిల్పా రవి

నంద్యాల(అర్బన్): రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఎదుర్కోలేక చంద్రబాబు దుష్టచతుష్టయం వక్రమార్గాలకు తెరలేపారని, ఎన్ని కుతంత్రాలు చేసినా వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమని ఎమ్మెల్యే శిల్పారవి చంద్రకిశోర్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించారన్నారు. మండలంలోని మిట్నాల గ్రామంలో మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నంద్యాల ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అఖండ మెజార్టీ గెలిపించాలని కోరారు. నాయకులు తిరుపతిరెడ్డి, గోపాల్‌రెడ్డి, రాజేశ్వరరెడ్డి, నందిరెడ్డి, శివరామిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, ఎంపీపీ ప్రభాకర్, న్యాయవాది కృష్ణారెడ్డి, బసవేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి,సంక్షేమమే జగనన్న అజెండా



బోయలకుంట్లలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి

శిరివెళ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఐదేళ్లుగా అభివృద్ధి సంక్షేమమే అజెండాగా పాలన సాగించారని, దీంతో గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తుండగా, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బోయలకుంట్లలో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో గ్రామంలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా 24.07 కోట్లు ప్రజలు లబ్ధి పొందారన్నారు. గ్రామ ఆవిర్భావం నుంచి పంచాయతీ కార్యాలయం లేక పోవడం సిగ్గు చేటన్నారు. తమ ప్రభుత్వంలో రూ.42 లక్షలతో గ్రామ సచివాలయం నిర్మించామన్నారు. ముస్లీం, బీసీలకు 659 మంది నిరు పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూ చేశామని చెప్పారు. 611 మంది రైతులకు రూ. 2.95 కోట్ల రైతు భరోసా, 521 మంది పొదుపు మహిళలకు రూ.1.07 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. మంచి చేసిన జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకోవాలని మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందారెడ్డి, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని అభ్యర్థించారు. సర్పంచు జింకల నాగన్న, దేవస్థానం చైర్మన్ నారాయణ, సొసైటీ చైర్మన్ శివలింగం, మైనారిటీ నాయకుడు జబ్బార్, ఉప సర్పంచ్ గిట్టల మదార్‌వలి, ఖాజీపీరా, సుబ్బయ్య, వెంకటన్న, ఇస్మాయిల్, బీరవోలు నన్నే, సిరిగిరి ఆదినారాయణరెడ్డి, సిరిగిరి ధనుంజయరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇందూరి ప్రతాపరెడ్డి, ఎంపీపీ నాయక్ వసీం, జిల్లా ఉపాధ్యక్షుడు బీ.అబ్దుల్ సలాం పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం



ఆర్.జంబులదిన్నెలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న గంగుల ప్రభాకర్‌రెడ్డి

ఉయ్యాలవాడ : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకుందామని జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ఆర్.జంబులదిన్నె, పెద్దయమ్మనూరు, ఇంజేడు, సర్వాయిపల్లె గ్రామాల్లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో సమష్టిగా పని చేయాలని సూచించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధిని, టీడీపీ పాలనతో పోల్చి వివరించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి బిజేంద్రారెడ్డి గెలిపించేలా ఓటర్లను చైతన్య పరచాలన్నారు. కార్యక్రమంలో నాయకులు భూమా కిశోర్ రెడ్డి, సర్పంచ్‌లు ప్రసాద్, సరాబు ఉమ, ఎంపీటీసీ సభ్యులు సత్తిగారి బాలిరెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గజ్జెల కృష్ణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, నాయకులు సరాబు దస్తగిరి, గిరిధర్‌బాబు పాల్గొన్నారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా

గోస్పాడు: మండలంలోని యాళ్లూరు గ్రామ వలంటీర్లు 24 మంది మంగళవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ నాగఅనసూయకు అందజేశారు. వలంటీర్లు కిరణ్, తిరుపాలు ప్రశాంత్ మాట్లాడుతూ యాళ్లూరు గ్రామంలో రెండు సచివాలయాలుండగా యాళ్లూరు–1 పరిధిలో 25 మంది, యాళ్లూరు–2 పరిధిలో 25 మంది వలంటీర్లు పనిచేస్తున్నారన్నారు. అందులో యాళ్లూరు–1 13 మంది, యాళ్లూరు–2లో 11 మంది రాజీనామా చేశారని చెప్పారు. శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డిని, పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని మరో మారు ఆదరించండి



31వ వార్డులో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న నాగిని రవిసింగారెడ్డి

నంద్యాల(సిటీ): గత 58నెలలుగా పేదలందరికీ మంచి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించి మరోమారు గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి నాగిని రవిసింగారెడ్డి కోరారు. మంగళవారం పట్టణంలోని 31వ వార్డు కౌన్సిలర్ అనురాధ, 41వ వార్డులో కౌన్సిలర్ పున్నా రాజేశ్వరి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అనేక విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి దేశంలో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అధునాతన మౌలిక సదుపాయాలతో పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దిన ఎంపీ, ఎమ్మెల్యేలను మరోమారు భారీ మెజార్టీతో గెలిపిస్తే జిల్లా కేంద్రాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతారని చెప్పారు.

శ్రీరామాయణం జగతికి సందేశం

నంద్యాల(వ్యవసాయం): శ్రీమద్రామాయణం లేకపోతే మానవ జాతికి ఆదర్శమే లేదని మానవుడిగా జన్మించి ఎలా ధర్మాచరణ చేయాలో ప్రపంచానికి చూపిన పురుషోత్తముడు శ్రీరాముడు అని ధర్మప్రచారకులు మద్దయ్య స్వామి తెలిపారు. మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలో ఎస్‌బిఐ కాలనీ రామాలయంలో శ్రీమద్రామాయణ ప్రవచన సప్తహా కార్యక్రమం ముగించారు. ఈ సందర్భంగా శ్రీమద్రామాయణం జగతికి సందేశం అనే అంశంపై భక్తులకు ప్రవచనాలను వివరించారు. అనంతరం ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ నిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి, ప్రవచకుడు మద్దయ్య స్వామిని ఘనంగా సత్కరించారు. ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, రామిరెడ్డి, వెంకటశేషయ్య, గంగాధర చౌదరి, వెంకటరామిరెడ్డి, భార్గవశర్మ పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



కేజీ రోడ్డుపై పోలీసు కవాతులో జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు, ఎస్పీ రఘువీర్‌రెడ్డి

నందికొట్కూరు: సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని పోలీసు స్టేషన్ నుంచి కేజీ రోడ్డుపై పటేల్ సెంటర్, పొట్టి శ్రీరాములు సెంటర్, తాలూకాఫీస్ రోడ్డు, పాతబస్టాండ్ వరకు పోలీసు కవాతు నిర్వహించారు. కేంద్ర సాయుధ పోలీసు బలగాలతో నిర్వహించిన కవాతులో కలెక్టర్‌తో పాటు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, డీఎస్పీ శ్రీనివాసరావు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎన్నికల్లో ఎలాంటి భయాందోళనకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీసు భద్రత మీ వెంటే ఉంటుందని చెప్పారు. నిష్పక్షపాతంగా, నిర్భయంగా ఓటు వేయాలని కోరారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. ఓటు వేసేందుకు ప్రజలకు పోలీసులు ఉండగా ఉంటారని, ఎటువంటి అపోహలకు గురికావద్దని సూచించారు. కార్యక్రమంలో సీఐలు ప్రకాష్‌కుమార్, విజయభాస్కర్, ఎస్ఐలు వెంకటరమణ, నాగార్జున, లక్ష్మీనారాయణ, జగన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కుమారస్వామికి విశేష పూజలు



ప్రత్యేక అలంకరణలో కుమారస్వామి

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్ల ఆలయ ప్రాంగణంలోని కుమారస్వామి ఉపాలయంలో మంగళవారం ఆలయ అధికారులు, అర్చకులు విశేష క్రతువులను నిర్వహించారు. కుమారస్వామికి అభిషేకము, సుబ్రహ్మణ్య, అష్టోత్తరము చేసిన అనంతరం స్తోత్రపారాయణాలు చేశారు. స్వామివారికి పంచామృతాలు, వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించారు.

రాములోరి కల్యాణానికి సర్వం సిద్ధం

- శ్రీరామనవమికి చురుగ్గా ఏర్పాట్లు
- భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు





సంజీవనగర్ రామాలయంలో కల్యాణోత్సవానికి ఏర్పాట్లు నిర్వహిస్తున్న దృశ్యం

నంద్యాల(వ్యవసాయం): శ్రీరామనవమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించేందుకు పట్టణంలోని పలు రామాలయాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ఏడాది అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఆలయాలను ముస్తాబు చేశారు. సీతారాముల కల్యాణం తిలకించేందుకు వచ్చే భక్తులకు పెసర పప్పు, బెల్లం పానకం, అన్న వితరణకు ఏర్పాట్లు, చలువ పందిళ్లు, పూలంగి సేవ కార్యక్రమం, పూలతో అలంకరించిన కల్యాణ వేదికలను సిద్ధం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా నిర్వాహకులు ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. సంజీవనగర్ రామాలయంలో శ్రీభగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12గంటలకు అభిజిత్ లగ్నంలో స్వామి వారి దివ్య కల్యాణం సుధీంద్రాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. సీతాదేవి అమ్మవారికి ఒడిబియ్యం కార్యక్రమం, సాయంత్రం శ్రీనివాసనగర్ పురవీధుల్లో స్వామి వారి గ్రామోత్సవం చేపట్టనున్నారు. బైటిపేట ఆంజనేయస్వామి దేవస్థానంలో రాములవారి కల్యాణం అనంతరం అన్నదానం ఉంటుందని ఈఓ ఆంజనేయశర్మ తెలిపారు. ఎస్‌బీఐ రామాలయం, ఎన్‌జీఓ కాలనీ, నందమూరినగర్, రైల్వే స్టేషన్ కోదండ రామాలయం, టెక్కె నాగులకట్ట దేవాలయం, సంగపేట, కోటవీధి రామాలయం, ఉప్పరిపేటలోని భక్తాంజనేయస్వామి దేవాలయాల్లో సదుపాయాలు సిద్ధం చేశారు. మున్సిపల్, విద్యుత్, పోలీస్ శాఖ అధికారులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ముందస్తులు చర్యలు తీసుకున్నారు.

జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి కొనసాగింపు



రాంపల్లెలో ఓట్లు అభ్యర్థిస్తున్న గంగుల సారికారెడ్డి

చాగలమర్రి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఆయనను సీఎంగా గెలిపించుకుంటే ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగుతాయని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సతీమణి గంగుల సారికారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రాంపల్లె, తిప్పనపల్లె, చిన్నబోధనం గ్రామాల్లో మేకల రఘురామయ్య, నరేష్ సింహారెడ్డి, సర్పంచ్ యామా నర్సమ్మతో కలిసి మంగళవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మీదేవి, ఎంపీపీ వీరభద్రుడు, సింగిల్‌విండో అధ్యక్షుడు దస్తగిరి, న్యాయవాది సరిత, ఎంపీటీసీలు లక్ష్మీరెడ్డి, పత్తి నారాయణ, సర్పంచ్ గోవిందయ్య, ఉప సర్పంచ్ షేక్ మహమ్మద్ సోహెల్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ, జిల్లా అధ్యక్షుడు జి.గణేష్‌రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు శేషు రమేష్, వార్డు సభ్యులు ముల్లా బురాందీన్, షేక్.షబ్బీర్, పగిడాల బాబు, రహీమాన్ పాల్గొన్నారు.

వైభవంగా అష్టాదళ పాదపద్మారాధన





శ్రీకాళికాంబ , వేంకటేశ్వరస్వామి వార్లకు అష్టాదళ పాదపద్మారాధన సేవ నిర్వహించిన దృశ్యం


నంద్యాల(వ్యవసాయం): గాంధీచౌక్‌లో వెలసిన శ్రీ కాళికాంబ చంద్రశేఖర దేవస్థానంలో కాళికాంబదేవికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్‌కు ఉదయాన్నే సుప్రభాత సేవ, పంచామృత అభిషేకాలు, నిమ్మ, వేప రసాలతో ప్రత్యేక అభిషేకాలు చేపట్టి పట్టు వస్త్రాలతో అలంకరించి వివిధ రకాల పూలతో పూలంగి సేవ చేపట్టారు. అమ్మవారికి వడిబియ్యం కార్యక్రమం నిర్వహించి, 108 వెండి పుష్పాలతో అష్టాదళ పాదపద్మారాధన సేవ అనంతరం మహా మంగళ హారతులు ఇచ్చారు. అలాగే.. సంజీవనగర్ రామాలయంలో వెలసిన మంగళవారం శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామికి అష్టాదళ పాదపద్మారాధన సేవ వైభవంగా నిర్వహించారు. మూలవిరాట్‌కు ఉదయాన్నే సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు నిర్వహించి పట్టువస్త్రాలతో అలంకరించి 108 బంగారు పుష్పాలచే అష్టాదళ పాదపద్మారాధన సేవ జరిపించారు.

శ్రీలక్ష్మీరంగనాథస్వామికి పట్టువస్త్రాల సమర్పణ




పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న తహసీల్దార్ బాబూ రాజేంద్రప్రసాద్

జూపాడుబంగ్లా: తర్తూరు శ్రీలక్ష్మీరంగనాథస్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం జూపాడుబంగ్లా తహసీల్దారు బాబూ రాజేంద్రప్రసాద్ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. బ్రహ్మోత్సవాలను పురష్కరించుకొని ప్రతి ఏటా స్వామివారు పెళ్లికుమారుడిగా ముస్తాబయ్యే పూలచపురం ఉత్సవం నాడు స్వామి, అమ్మవార్లకు ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు అందజేయడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా జూపాడుబంగ్లా తహసీల్దారు స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకురాగా.. ఆలయ ఈఓ వెంకటరమణ, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను అర్చకులకు అందజేయగా వారు వేదమంత్రాల మధ్య స్వామివారికి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా తహసీల్దార్‌తో పాటు డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్‌లను ఆలయ ఈఓ శాలువా, పూలమాలతో సత్కరించగా, అర్చకులు వేదఆశీర్వచనాలు పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ పీఎం నాగిరెడ్డి, ఆర్ఐ శ్రీరంగారెడ్డి, వీఆర్వోలు పాల్గొన్నారు.



శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు



రుద్రవరంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ వర్గీయులు

వైఎస్సార్‌సీపీలో చేరిక



గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి, భూమా కిశోర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ శ్రేణులు

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలో టీడీపీ నాయకుల మంగళవారం మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక 10వ వార్డు ప్రముఖ పాన్ వ్యాపారులు అమీర్‌సాహెబ్, సాజిద్‌సాహెబ్, మహమ్మద్ అలీసుభాన్, ఖలీల్ కుటుంబ సభ్యులు, అనుచరులకు మోహన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

రుద్రవరం: స్థానిక ఎస్సీ కాలనీ వాసులు మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. కాలనీకి చెందిన ఆర్ఎంపీ ప్రభాకర్ కుటుంబ సభ్యులతో పాటు కెనడీ, మోహన్, ఏసన్న, మహేష్, విజయకుమార్, అభిలాష్, బాలన్న, జాన్, ఆమోస్, సైమన్, శ్రీకాంత్, శాంతన్న, పుల్లయ్య, మరియమ్మ, కే.జాన్‌తో పాటు మరో 10 కుటుంబాల వారికి జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, పుట్టాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, విజయ డెయిరీ డైరెక్టర్ గంగుల విజయసింహా రెడ్డి, పుట్టాలమ్మ క్షేత్ర కమిటీ డైరెక్టర్ గంగిశెట్టి తిమ్మయ్య, నాయకులు కొల్లం పుల్లయ్య, తెలుగు బాబు, దేవగుడి జాకీర్, రెడ్డిపల్లె సన్న, క్రిష్ణమూర్తి, గఫూర్ సాహెబ్,కేసీ నరసింహులు,లడ్డన్న ఉన్నారు.

ఆళ్లగడ్డ: స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు సంజీవ కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ నుంచి 20 కుటుంబాలు మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు భూమా కిశోర్‌రెడ్డి వారికి కండువా పార్టీలోకి కప్పి ఆహ్వానించారు. లక్ష్మణ్, బాబు, శంకర్, బాషా, ఉసేని, పెద్దయ్య, మౌలాలి, శివ, వెంకటరమణారావు, కానాలా బాషా, కాశీంవలి, రమేష్ తదితర కుటుంబాలు పార్టీలో చేరాయి.



సర్వాయిపల్లెలో భూమా కిశోర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన మాజీ గ్రామ సర్పంచ్, కార్యకర్తలు

బీజేపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి..

ఉయ్యాలవాడ : మండలంలోని సర్వాయిపల్లె గ్రామ మాజీ సర్పంచ్ ఆవుల మహేశ్వరమ్మ, మాజీ ఉప సర్పంచ్ రాఘవేంద్రారెడ్డి ఆధ్వర్యంలో విశ్వనాథ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివరాముడు, తిరుపాలు, బాలముని, రూబేన్, దొరస్వామి, ఏసుదాసుతో పాటు మరో 50 కుటుంబాలు మంగళశారం బీజేపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికిమా కిశోర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన మాజీ గ్రామ సర్పంచ్, కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రామతీర్థం దేవస్థాన మాజీ చైర్మన్ అంబటి మహేశ్వరరెడ్డి, భూమా వీరభద్రారెడ్డి పాల్గొన్నారు.

ఎన్‌డీఏతో జత కట్టిన పార్టీలను ఓడించాలి



మాట్లాడుతున్న నాగేశ్వరరావు

నంద్యాల(న్యూటౌన్): ఎన్‌డీఏలో భాగమైన బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ వచ్చే న్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. నరేంద్రమోదీ ఈడీ, సీబీఐ తదతర సంస్థలను తన గుప్పెట్లో పెట్టుకొని ప్రతిపక్ష పార్టీలను బెదిరిస్తున్నారని విమర్శించారు. సీపీఐ అభ్యర్థులు రంగనాయుడు, రామచంద్రరామచంద్రారావు ను గెలిపించాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకన్న, రఘురామ్మూర్తి, ప్రసాద్, సోమన్న, ధనుంజయుడు, నాగరాముడు పాల్గొన్నారు.